# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
4-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 102

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## చర్చల సవాళ్లు వెనుకబడిన కాంగ్రెస్

### అధికారపక్షంలో కొరవడిన సమన్వయం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి పై చేయి సాధిస్తోందా? చర్చల సవాల్ లో కాంగ్రెస్ పార్టీలో సమన్వయ లోపం బయటపడిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రెండు రోజుల కిందట తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఉత్కంఠ భరితమైన, హై వోల్టేజ్ డ్రామా నడిచిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అప్పులపై దమ్ముంటే చర్చకు రండి అంటూ

2లో

## కాంగ్రెస్‌కు ఏమైంది?!

మరోసారి సవాళ్ల పర్వం

ఈసారి ప్రెస్ క్లబ్ కు పిలిచిన మంత్రి జూపల్లి

అధికార పార్టీ తీరుపై అంతటా విస్మయం



## బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా
# రూ. 8,21,651 కోట్లు

అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు

చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు

నాటి అప్పులు, తప్పులపై కెసిఆర్ స్పందించాలి

హరీష్ రావు అబద్దాలను కట్టిపెడితే మంచిది

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్,జూలై3(ఆర్ఎన్ఎ):గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి

- మిగతా 2వ పేజీలో



## బీజేపీకి బండి సంజయ్ షాక్

జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారానికి దూరం

గ్రేటర్ వరంగల్ పైనే దృష్టి పెడతానని ప్రకటన

కార్యకర్తల సమావేశంలో మనోగతం వెల్లడి

వరంగల్ గెలుస్తామో, జీహెచ్ఎంసీ గెలుస్తామో

చూద్దామంటూ పార్టీ నేతలకు సవాల్

బీజేపీలో ఫైర్ బ్రాండ్ నేతగా పేరున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. టోన్ మారింది. ఏ సమస్యపైనైనా పార్టీలో ముందుగా స్పందించే వ్యక్తిగా, పార్టీకి ఎక్కడ అవసరం వస్తే అక్కడి వెళ్లే నేతగా పేరు తెచ్చుకున్న సంజయ్ ఇప్పుడు తనకు తానుగా హద్దులు గీసుకుంటున్నారు.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

2లో

రానున్న మునిసిపల్ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ లో తాను ప్రచారానికి దూరంగా ఉంటానని ప్రకటించారు. పార్టీ తనకు అప్పగించిన గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ను మాత్రమే తాను చూసుకుంటానని, హైదరాబాద్ ను అక్కడి నేతలే చూసుకుంటారని వ్యాఖ్యానించారు.



## అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు

పూటకో మాట.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు

విమర్శలు గుప్పించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

2లో

## రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం



### ఈ జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం

- నల్లగొండ-మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి
- వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు
- 6న కరీంనగర్ జిల్లా హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- హై కోర్టు భవనం,ఉస్మానియా ఆసుపత్రి డిసెంబర్ కల్లా పూర్తి కావాలి
- టిమ్స్,నిమ్స్,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పూర్తి చేయండి
- ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ,కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో

## రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా

'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం

సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మాణం

సీమలో పారాల్సింది రక్తం కాదు..నీళ్లు

మావిగన్, విజయవాడ..రేపు మరేంటో


జగన్ తీరుపై పరోక్షంగా విమర్శలు

సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

3లో



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కడప జిల్లాలోని




## అమాంతంగా పెరిగిన బంగారం ధరలు

తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుదల నమోదు

మళ్లీ లక్షా 50 వేలు దాటిన తులం బంగారం ధర

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. తగ్గినట్లే తగ్గిన పసిడి ధర అమాంతం పెరిగిపోయింది. అంతర్జాతీయ ధరలను అనుసరించి

2లో



# చర్చల సవాళ్లు వెనుకబడిన కాంగ్రెస్

సీఎం రేవంత్, మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాళ్లను ప్రతిపక్ష బీఆర్ఎస్ అంతే దూకుడుగా స్వీకరించింది. అయితే ఈ ఓపెన్ డిబేట్ చాలెంజ్ లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్పష్టమైన సమన్వయ లోపం బయటపడింది.

**డిఫెన్స్ లో హస్తం..**

రాష్ట్రంలో అప్పుల భారం, గురుకులాల టెండర్లలో అవినీతిపై భారత రాష్ట్ర సమితి నేతలు ఆరోపణలు చేశారు. దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం సవాల్ చేశారు. కానీ ఇలా సవాల్ చేసిన వారు వెనక్కి తగ్గడం, ఆపై పోలీసులను ఉపయోగించి ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయించడంతో.. కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా డిఫెన్స్ లో పడింది. సెల్ఫ్ గోల్ వేసుకుందన్న అభిప్రాయం పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని.. అది అబద్ధమైతే తాను రాజీనామా చేస్తానని.. గురువారం తానే స్వయంగా తెలంగాణ భవన్ కు వచ్చి చర్చిస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ చేశారు. అయితే దీనిని కేటీఆర్ తనకు అనుకూలంగా మార్చుకున్నారు. గురువారం ఉదయం 10:00 కల్లా తెలంగాణ భవన్లో మంత్రి జూపల్లి కోసం ప్రత్యేకంగా ఒక కుర్చీ, సత్కరించేందుకు ఒక శాలువా సిద్ధం చేసి కేటీఆర్ ఎదురుచూశారు. కానీ జూపల్లి కృష్ణారావు అక్కడకు రాలేదు.

**పోలీసుల అరెస్టుతో..**

మరోవైపు మరో అంశంపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన సవాల్ ను స్వీకరిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు బయలుదేరారు. కానీ అక్కడకు చేరకముందే పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ మొత్తం వ్యవహారంలో కాంగ్రెస్ మంత్రుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. ఒక మంత్రి తెలంగాణ భవన్ కు వెళ్తానంటారు. ఇంకో మంత్రి గన్ పార్క్ వద్దకు రమ్మంటారు. తీరా ప్రతిపక్షం రోడ్డుపైకి వస్తే పోలీసులు అరెస్టు చేశారు. సవాల్ చేసింది కాంగ్రెస్ మంత్రులు.. అరెస్టు చేసింది పోలీసులు. పక్కా ఆధారాలు లేకపోవడంతోనే.. కాంగ్రెస్ మంత్రులు చర్చకు రాలేకపోయారు అంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్ ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. ఇప్పటివరకు తెలంగాణ పాలిటిక్స్ లో కాంగ్రెస్ పార్టీ పై చేయి సాధిస్తూ వచ్చింది. దానిని సమన్వయ లోపం పుణ్యమా అని జేజేతులా వదులుకుంది.

# కాంగ్రెస్‌కు ఏమైంది?!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో సవాళ్ల పర్వం నడిచిన సంగతి తెలిసిందే. అయితే ఇది ముగిసిందని భావించారు. కానీ మరోసారి వీధికి ఎక్కింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులపై బహిరంగ చర్చకు రావాలంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు.. మరోసారి గులాబీ పార్టీ నేతలకు సరికొత్త సవాల్ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు అప్పుల పూర్తి జాబితా, ఆధారాలతో తాను హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కు వస్తున్నానని.. దమ్ముంటే రావాలంటూ ఆయన గడువు విధించారు. అయితే నిన్ననే ఈ సవాళ్ల పర్వంలో కాంగ్రెస్ వెనుకబడింది. ఈరోజు మరోసారి తెరపైకి తేవడం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్ అవుతుంది.

**తెలంగాణలో భిన్న వైఖరి..**

ఏ రాష్ట్రంలోనైనా అధికారపక్షం, విపక్షం మధ్య సవాల పర్వం నడుస్తూ ఉంటుంది. కానీ దానికి అత్యున్నత వేదికగా చట్టసభలు ఉంటాయి. అసెంబ్లీ వేదికగా శ్వేత పత్రాలు విడుదల చేయడం, గణాంకాలతో విపక్షాల నోళ్లు నొక్కడం అధికార పార్టీలకు పరిపాటి. కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ భిన్నమైన వైఖరిని అనుసరిస్తోంది. శాసనసభలో చర్చ జరపకుండా.. తెలంగాణలోని ప్రెస్ క్లబ్బులు.. చౌరస్తాల వేదికగా సవాళ్లు విసరడానికి ప్రాధాన్యం ఇస్తుండడంపై విస్మయం వ్యక్తం అవుతుంది. పరిపాలనపై దృష్టి పెట్టాల్సిన అధికారపక్షమే ఇటువంటి వీధి చర్చలను కొనసాగిస్తుండటం మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**రాజకీయంగా కార్నర్..**

మరోవైపు అధికారపక్షం విపక్ష మాదిరిగా వ్యవహరిస్తుండడం మాత్రం విస్మయం వ్యక్తం అవుతోంది. సాధారణంగా శాసనసభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వనందున.. తమ మైకులు కట్ చేస్తున్నందున.. బయట వేదికల్లో మాట్లాడడం అనేది సహజం. ఏపీలో జరుగుతోంది అదే. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు కాబట్టి.. వారాంతపు ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికార పార్టీ సైతం అలానే వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ఈ రకమైన రివర్స్ పాలిటిక్స్ వల్ల కాంగ్రెస్ పార్టీ లాభపడడం కంటే రాజకీయంగా కార్నర్ అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజా సమస్యలను రాష్ట్ర ఆర్థిక వాస్తవాలను సభలో పెట్టి ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టాల్సింది పోయి.. ఇలా ప్రెస్ మీట్లకు, సవాళ్లకు పరిమితం కావడం ఎంత మాత్రం మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సర్ ప్రక్రియ సజావుగా సాగాలి

### ఖైరతాబాద్,రాజేంద్రనగర్‌లలో పరశీలన

హైదరాబాద్: రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు రెడ్డి శుక్రవారం నాడు ఖైరతాబాద్, రాజెంద్రనగర్ నియోజకవర్గలలో పర్యటించి పక్రియ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ నెం.211, బంజారాహిల్స్ , పరిధిలోని ఫిల్మ్ నగర్ పోలింగ్ స్టేషన్ నం. 184ను సందర్శించారు. అదేవిదంగా రాజేంద్రనగర్ నియోజకవర్గలోని కోకాపేట, మంచిరేవుల ప్రాంతాలలో గల పోలింగ్ క్రేందాలను సందర్శించి, పక్రియ పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చేసే ఓటర్ల గణన పురోగతి తెలుసుకున్నారు. అలాగే, శాశ్వతంగా తరలివెళ్లిన, మరణించిన, డూప్లికేట్ ఓటర్ల ధృవీకరణ, పరిష్కారం కోసం సరైన పక్రియను అనుసరించాలని బిఎల్‌వో లను ఆదేశించారు. ఖచ్చితంగా ఇంటింటికీ వెళ్లి గణన పత్రాలను స్వయంగా ఓటర్లకు అందచేయాలని ఆయన ఆదేశించారు. అలాగే, యాప్ ద్వారా శాశ్వతంగా నివాసం మారినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాల పరిశీలన, తొలగింపు పక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ల ఆన్ లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని ఈ విషయంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు.

### మైనార్టీ క్రిష్టియన్స్ కోసం పోర్టల్ ప్రారంభం

హైదరాబాద్,జూలై: రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రారంభించింది. ఈ మేరకు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఓబీఎంఎంఎస్ పోర్టల్‌ను ప్రారంభించారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుట్టు మిషన్, పెట్టీ బిజినెస్, బైక్, ఈ-బైక్ వంటి స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జులై 3 నుంచి జులై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు.

# బీజేపీకి బండి సంజయ్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా వరంగల్ లో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన వ్యాఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా హైదరాబాద్ లో గెలుస్తామో, వరంగల్ లో గెలుస్తామో చూద్దాం అంటూ సవాల్ విసిరారు. అయితే సంజయ్ ఎవరిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారో గానీ.. సవాల్ మాత్రం సొంత పార్టీ నేతలకే తగిలేలా ఉంది.

**గత ఎన్నికల్లో కలిసొచ్చిన ప్రచారం..**

జీహెచ్ఎంసీకి 2020లో జరిగిన ఎన్నికల్లో ఆనాడు రాష్ట్ర బీజేపీ శాఖకు అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ చేసిన ప్రచారం ఆ పార్టీకి బాగా కలిసివచ్చింది. సంజయ్ దూకుడైన ప్రచారం పార్టీలో, కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపడంతోపాటు ప్రజలకు విపరీతంగా ఆకర్షించింది. దాంతో ఆ ఎన్నికల్లో బీజేపీకి గతంలో ఎన్నడూ లేనివిధంగా 48 స్థానాలు వచ్చాయి. అదే ఊపు ఆ తరువాత కూడా కొనసాగింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికల నాటికి పరిస్థితులు మారి.. బండి సంజయ్ ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. అయినా.. మరోసారి ఎంపీ అయి కేంద్ర మంత్రి కూడా అయ్యరు. కానీ, ఇటీవల ఆయన కుమారుడిపై పోక్సో కేసు నమోదవడం, ఇప్పటికీ అతడు జైల్లోనే ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంపీకి తాను దూరంగా ఉండాలని సంజయ్ నిర్ణయించుకోవడం చర్చనీయాంశంగా మారింది. తన కొడుకును కేసు నుంచి కాపాడుకునేందుకు సంజయ్ చాలా ప్రయత్నాలు చేసినా.. పార్టీ నుంచి ఆయనకు ఎటువంటి మద్దతు లభించలేదన్న ప్రచారం ఉంది. సంజయ్ కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నరని, హైదరాబాద్ కు చెందిన పెద్ద నేతలు తనకు అండగా నిలవలేదని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఉద్దేశంతోనే రాష్ట్ర పార్టీకి ఇబ్బంది కలిగే నిర్ణయం తీసుకుని ఉంటారని అంటున్నారు.

**మాస్ లీడర్ లేకపోతే..**

బీజేపీకి రాష్ట్రంలో మాస్ లీడర్లు లేరన్న అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో బలంగా ఉంది. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నాటి ప్రభుత్వంపై తూటాల్లాంటి మాటలతో విరుచుకుపడేవారు. అదే ఆయనకు పెద్ద గుర్తింపు తెచ్చింది. పార్టీకీ ఉపయోగపడింది. కానీ, ఇప్పుడు ఆయన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం బీజేపీకి ఎదురు దెబ్బే అవుతుందని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయి. హైదరాబాద్ లో సీనియర్ నేతలంతా ఉన్నా.. ప్రజలను ఆకర్షించే సత్తా వారిలో లేదన్న అభిప్రాయాలున్నాయి. దీంతో సంజయ్ తోనే తిరిగి ప్రచారం చేయిస్తారని అంటున్నారు. చివరికి ఏం జరుగుతుందో, బీజేపీ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం

భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మూలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు - ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో ప్లలె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తె స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.మీ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్-2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.మీ పొడవుగల నల్లగొండ-మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని,అయినా..వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్ లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు. ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. ఈజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా....మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబర్ 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సనత్ నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ మంత్రి సూచించారు.

# బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం లేనిపోని అబద్దాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు , బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు , కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డిప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్దాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్దాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు

సంగారెడ్డి,జూలై3(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్దాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశాడు. కానీ రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3,45,294 కోట్లు అని చెప్పాడు. నాలుగు నెల కిందనే నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అంత చెప్పాడు అంటే ఈ నాలుగు నెలలది కూడా కలిపితే రూ. 4 లక్షల కోట్లు దాటుతుందన్నారు. జూపల్లి ఒక మాట చెబుతున్నాడు, రేవంత్ రెడ్డి ఇంకో మాట చెబుతున్నాడు. ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించాడు. పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు.

## అమాంతంగా పెరిగిన బంగారం ధరలు

మళ్లీ రూ.1.50 లక్షల స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఒక్కరోజులోనే రూ.3300 మేర పెరిగింది. అటు వెండి సైతం కిలో రూ.5వేలు పెరిగి రూ.2.45 లక్షలకు చేరుకుంది. దేశ రాజధాని దిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర గురువారం రూ.1,47,500గా ఉండగా.. రూ.1,50,800కి చేరింది. వెండి రూ.2.40 లక్షల నుంచి రూ.2.45 లక్షలకు పెరిగింది. అంతర్జాతీయంగా పసిడి ధర ఔన్సు ఒక్కరోజులో 57 డాలర్లు పెరిగి 4,181 డాలర్లకు చేరుకోగా.. వెండి ఔన్సు 2.44 శాతం పెరిగి 62.45 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం, వెండి ధరలు ఇటీవల దిద్దుబాటుకు గురయ్యాయి. గరిష్ఠాల నుంచి దాదాపు 10 శాతం మేర పతనమయ్యాయి. దీంతో వీటి ధరలు మరింత పడతాయన్న అంచనాలతో చాలా మంది తమ వద్ద ఉన్న బంగారాన్ని సైతం విక్రయించారు. అయితే, అంతర్జాతీయంగా చోటుచేసుకున్న పరిణామాలు పసిడికి మళ్లీ డిమాండ్ కల్పించాయి. అమెరికాలో వడ్డీ రేట్లు పెంపుపై ఉన్న భయాలు పోవడం, డాలరు విలువ తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికాలో తాజాగా వెలువడిన నాన్ ఫామ్ పేరేల్ డేటా అంచనాల కంటే తక్కువగా నమోదు కాగా... ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతోందంటూ ఫెడ్ ఛైర్మన్ కెవిన్ వార్ష్ ఇచ్చిన సంకేతాలు వడ్డీ రేట్ల పెంపు భయాలను పోగొట్టాయి.

# సవాళ్లు విసరడం..పారిపోవడం అలవాటే

### రేంవత్, మంత్రుల తీరే ఇందుకు నిదర్శనం

### మాజీమంత్రి వేముల ప్రశాతంత్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్: ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసరడం, పారిపోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మంత్రులు కూడా అదేతరహాలో ఉన్నారని మండిపడ్డారు. ఇందుకు తాజాగా మంత్రులు వ్యవహరించిన తీరే నిదర్శనమని అన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరి తోక ముడిచిన కాంగ్రెస్ మంత్రుల డొల్లతనం బయట పడిందని , మంత్రులు పోలీసులను అడ్డంపెట్టుకొని పారిపోయారని ఆరోపించారు. గతంలో సవాల్ చేసిన రేవంత్ రెడ్డి ప్రెస్‌క్లబ్‌ను కల్లు కాంపౌండ్‌తో పోల్చి పారిపోగా , కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మూడు నెలల్లోనే మల్కాజీగిరి ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు.ఉద్యమం జరిగినప్పుడు గుర్తుకు రాని గన్‌పార్క్ కాంగ్రెస్ మంత్రులకు ఇప్పుడు గుర్తొచ్చిందా ? అంటు ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రులు అహంకారంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద సమాధానం లేనప్పుడే ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తారని మండిపడ్డారు. ఏదేని సమస్యపై రేవంత్ రెడ్డి డిఫెన్స్ లో పడగానే బండి సంజయ్ తెరపైకి వస్తాడని, బండి సంజయ్ డిఫెన్స్ లో పడగానే ముఖ్యమంత్రి తెరపైకి వస్తాడని విమర్శించారు. అమృత్ టెండర్ లో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి కుంభకోణంపై కేంద్రానికి లేఖ రాస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని వేముల ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్రానికి లేఖ రాస్తే ఇంతవరకు చర్యలే లేవని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు సెగకు మంత్రులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారని, ఇక ముందు ఇలాంటివి చాలా జరుగుతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలతో సింగరేణిలో బొగ్గు మాయం పై మంత్రి భట్టి విజిలెన్స్ విచారణకు ఆదేశించారని వెల్లడించారు. అప్పులపై, గురుకులాల్లో జరిగిన అవినీతిపై చర్చకు స్వయంగా సవాల్ విసిరిన కాంగ్రెస్ మంత్రులు, చర్చకు హాజరు కాకుండా వెనక్కి పారిపోవడం వారి పిరికితనానికి నిదర్శనం అన్నారు. చర్చ కోసం తెలంగాణ భవన్‌కు చేరుకున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఘన్ పార్క్‌కు బయలుదేరిన మాజీ మంత్రి హరీష్ రావును, అలాగే ఇతర ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్‌లను వందలాది మంది పోలీసులతో అడ్డుకోవడం, నిర్బంధించడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, కక్షసాధింపు పాలనకు పరాకాష్ట అన్నారు. అప్పులపై నిజంగా చర్చించే ధైర్యం ఉంటే పూర్తి స్థాయిలో అసెంబ్లీలో చర్చ నిర్వహించాలి. చర్చ కు కేసీఆర్ అవసరం లేదు. ఎంతమంది మంత్రులు వచ్చినా కేటీఆర్, హరీష్ రావు లెక్కలతో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. చర్చకు రమ్మని సవాల్ విసిరి, చర్చకు వచ్చిన ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ మంత్రులు భయపడి పారిపోయారనే విషయం స్పష్టమైంది.సవాల్ విసరడం, చివరకు తోక ముడవడం కాంగ్రెస్ మంత్రులకు అలవాటుగా మారింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సతీమణిని అఘామేఘాల మీద ప్రాధాన్యత లేని శాఖలకు బదిలీ చేయడం ప్రభుత్వం ఎంత భయపడుతోందో వెల్లడిస్తోంది. ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని అన్నారు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పిన మంత్రి జూపల్లి కృష్ణారావు భవన్ కి రాకుండా ఘన్ పార్క్ కి రమ్మంటే అక్కడికి కుడా వద్దకు వెళ్లేందుకు బయలుదేరిన కేటీఆర్‌ను కూడా పోలీసులతో అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది. బిఆర్ఎస్ నాయకులు పై అక్రమ కేసులు, అరెస్టులు, నిర్బంధాలతో భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎన్ని నిర్బంధాలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆపేది లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పూర్తిగా విఫలమయ్యారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించడంలో చేతులెత్తేసి, రాజకీయ కక్షసాధింపులకే పరిమితమయ్యారు. కాంగ్రెస్ మంత్రులు ప్రజా పాలనను గాలికి వదిలేసి అవినీతిలో మునిగిపోయారని వేముల విమర్శలు గుప్పించారు.

## ఘట్కేసర్ వద్ద రైలుకిందపడి దంపతుల ఆత్మహత్య

### వరంగల్ జిల్లా పాపయ్యపేట దంపతులుగా గుర్తింపు

హైదరాబాద్: మేడ్చెల్ జిల్లాలోని ఘట్కేసర్ సమీపంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గురువారం రాత్రి ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మృతులు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన రవికుమార్, శిరీషగా గుర్తించారు. ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఘట్కేసర్– బీబీనగర్ రైల్వే మార్గంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే జీఆర్‌పీ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరి మృతికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. దంపతుల మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. రవికుమార్, శిరీష మృతితో పాపయ్యపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## అడ్జిగదిలో యువతి అనుమానాస్పద మృతి

### యువతితో కలిసి వచ్చిన ఫారూఖ్ అనే వ్యక్తి అరెస్ట్

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్: నగరంలోని లంగర్‌హౌస్ పరిధిలో ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. మృతురాలిని రేణుక(26)గా పోలీసులు గుర్తించారు. హోటల్ గ్రాండ్ లాడ్జ్‌లో సదరు యువతి ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు తెలిపారు. ఫారూఖ్ అనే వ్యక్తితో కలిసి రేణుక హోటల్‌లో గది బుక్ చేసుకుంది. అనంతరం ఫారూఖ్ బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి రేణుక ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. అయితే.. ఇది ఆత్మహత్య కాదని, తమ కుమార్తెను హత్య చేశారని యువతి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న లంగర్‌హౌస్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫారూఖ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. యువతిది హత్యా, ఆత్మహత్యా అనే దానిపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన లంగర్‌హౌస్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండీ లైన్స్ వద్ద ఉన్న లాడ్జిలో రేణుక (26) అనే యువతి అనుమానాస్పద స్థితిలో మృతి ఘటన చోటు చేసుకుంది.

## రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా



జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత విజయనగరం జిల్లాలోని జిందాల్ పారిశ్రామిక పార్కును వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. కేవలం విశాఖపట్నం మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకువచ్చామని అన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగింది, ఎవరి హయాంలో మంచి జరిగిందో ప్రజలు చరిత్రను ఒకసారి గుర్తుచేసు కోవాలని కోరారు. స్టీల్ ఎ÷–లాంట్ ఏర్పాటుతో రాయలసీమ చరిత్రలో నవశకం మొదలైంది. రాయలసీమ బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతా. రాయలసీమ అంటే కరవు నేల కాదు జలకళ కాబోతోందన్నారు. ఈ ప్రాంతం హార్టికల్చర్‌హబ్‌గా మారిపోయింది. విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి మళ్లీ ప్రాణం పోస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో రాయలసీమ బిజీగా మారింది. రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ అని చూపిస్తున్నాం. ఇంకా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సజ్జన్ జిందాల్ సిద్ధంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో సీమకు అన్నీ మంచి రోజులే. రాయలసీమలో ఎ÷–లాంట్ ఏర్పాటు చేస్తామని ముందే మాట ఇచ్చాం. గతంలో మోసపూరిత శంకుస్థాపనలు చూశాం. 2019 డిసెంబరులో ఒకసారి, 2023లో రెండోసారి భూమిపూజ చేశారు. తట్ట మట్టి అయినా తీశారా.. చిన్న భవనమైనా కట్టారా? అడ్డంకులన్నీ తొలగించుకొని వచ్చాం, 1100 ఎకరాల భూమి ఇచ్చాం. రెండు స్టేజీల్లో రెండు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగనుంది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ఎ÷–లాంట్‌తో ఏపీ.. ఉక్కు రాష్ట్రంగా తయారవుతుంది. విశాఖ మాత్రమే కాదు.. రాయలసీమ కూడా ఉక్కుకు కేంద్రమవుతోందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఒకప్పుడు రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ సంస్కృతిని అంతం చేశామని, సీమలో పారాల్సింది రక్తం కాదు.. సాగునీరు. ఫ్యాక్షనిజం పోయినప్పటికీ, నేరాలు చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం దురదృష్టకరం అన్నారు. విధ్వంసమే అజెండాగా పెట్టుకున్న ఒక వ్యక్తి రాష్ట్రానికి ఏం చేయగలరు. 2014లో అమరావతిని రాజధానిగా అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు, అయితే అధికారంలోకి వచ్చాక.. మూడు రాజధానులంటూ నవ్వులపాలు చేశారు.

## ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు

### శంగవరపుకోటలో వర్చువల్‌గా ప్రారంభించిన చంద్రబాబు

### రాష్ట్ర అభివృద్ధికి కీలకం అన్న హోంమంత్రి అనిత

విజయనగరం: ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు పడింది. శుక్రవారం జిల్లాలోని శృంగవరపుకోట మండల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కడప జిల్లా జమ్ములమడుగు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నారు. రైతులకు భూమికి ఉన్న సంబంధం – తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మొదటి దశలో 535 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కు వస్తుందని చెప్పారు. వివిధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి వెల్లడించారు.

## అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

### యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి

### యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు

న్యూఢిల్లీ,జూలై 3(ఆర్ఎన్ఎ): అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగంని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు.

## అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

### హెచ్చరించిన వాతావరణ శాఖ

విశాఖపట్టణం: ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. వాయవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## విదేశీ పేరున్నంత మాత్రాన హిందువు కాదంటే ఎలా

### మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు

చెన్నై,జూలై3(ఆర్ఎన్ఎ): మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ, అమెరికా పౌరురాలు లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందూ భక్తురాలిగానే పరిగణించాలని ఆదేశించింది. లారా ఫ్రాన్సెస్‌ను 'అమెరికన్ క్రైస్తవ మహిళ'గా పేర్కొంటూ తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విదేశీయులు అనగానే క్రైస్తవులని అంచనా వేయడం తప్పు అని తెలిపింది. మనఃస్ఫూర్తిగా మతాన్ని ఆచరిస్తూ, హిందూ జీవన విధానాన్ని పాటిస్తే వారు హిందువులే అవుతారని స్పష్టం చేసింది. ఈ మేరకు తంజావూరు ఆలయంలో హిందూ మహిళలకు ఉండే అన్ని పూజా, దర్శన హక్కులు అమెరికన్ మహిళకు కూడా వర్తిస్తాయని తేల్చి చెప్పింది.

GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



## అసంపూర్తి భవనంతో అవస్థలు

### గాంధీ పార్క్ యూపీఎస్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి: ఎస్ఎఫ్ఐ

### లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 3: పట్టణంలోని గాంధీ పార్క్ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (యూపీఎస్) నూతన భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. శుక్రవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి భవన నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆందోళన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సైదానాయక్, డివిజన్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ.. ఆర్డీవో కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుతున్నప్పటికీ, నూతన భవనం రెండేళ్లుగా అసంపూర్తిగానే ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత ప్రభుత్వం 'మన ఊరు--మనబడి' పథకం కింద రూ. 1.80 కోట్లతో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా, ఇప్పటికీ పనులు పూర్తి కాలేదన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఏకం చేసి భవనం పూర్తయ్యే వరకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, శివ, కిరణ్, తరుణ్, లోహిత్, ఝాన్సీ, ప్రసన్నతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో బీఎల్‌వోలకు సహకరించాలి

### మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్డీవో రమణారెడ్డి సూచన



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 3:** ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్‌వోలు) మున్సిపల్ మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సంఘాల సభ్యులు పూర్తి సహకారం అందించాలని మిర్యాలగూడ ఆర్డీవో ఎస్. రమణారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డుల వారీగా రిసోర్స్ పర్సన్స్ ఎస్ఐఆర్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారాలు నింపడం, వాటిని సేకరించడం వంటి ప్రక్రియలో బీఎల్‌వోలకు తోడ్పాటునందించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్లు సైదిరెడ్డి, నాగమణి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, మున్సిపల్ మెప్మా టీఎంసీ పి. బక్కయ్య, సీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో తల్లి, ఏడాది బాలుడు అదృశ్యం.. ఆచూకీ కోసం పోలీసులు గాలింపు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ తన ఏడాది కుమారుడితో అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, సిరిగిరి మంజుల (22) జూలై 2వ తేదీ తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో తన ఏడాది కుమారుడు ఠాగూర్‌తో కలిసి ఇంటి బయటకు వెళ్లింది. చిన్నారికి డైపర్ మార్చేందుకు బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో వారు ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంజుల ఎత్తు సుమారు 5.5 అడుగులు, గోధుమ వర్ణం కలిగి ఉండగా, తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలదు. ఏడాది వయస్సు గల ఠాగూర్ ఎత్తు సుమారు 2 అడుగులు, తెల్లని వర్ణం కలిగి ఉన్నాడు. వీరిద్దరి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా ఆర్జీఐఏ పోలీసులను వెంటనే సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఈ నెలాఖరులో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే మరోమారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను పెట్టే యోచనలో కేంద్రం ఉంది. అయితే గత సమావేశాల్లో ఈ రెండు బిల్లులు వీగిపోయాయి. అయినా కేంద్రం తన పట్టును విడవకుండా ముందుకు సాగాలన్న యోచన లో ఉంది. ఈ బిల్లులు పాస్ కావాలంటే మూడోవంతు మెజార్టీ అవసరం. అందుకుత తగ్గ కసరత్తుచేస్తున్నట్లుగా ఉంది. ఇదే సందర్భంలో అన్ని పార్టీలతో చర్చించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాలన్న ఆనవాయితీని బిజెపి ఎప్పుడో విడనాడింది.



# పార్లమెంట్ సమావేశాలపై కసరత్తు !

గతంలో సమస్యలు లేదా బిల్లులకు సంబంధించి ముందస్తు అఖిపలక్ష సమావేశాలు జరిగేవి. కానీ అలాంటి ఆనవాయితీని బిజెపి పాటించడం లేదు. దాదాపు 12 ఏళ్లుగా ఏకాభిప్రాయ సాధనలో మోడీ ఏనాడూ ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఏం జరుగుతుందో కూడా ప్రతిపక్షాల ఊహకు కూడా అందడం లేదు. ఈ క్రమంలో రేపటి బిల్లులను ఎప్పుడు, ఎలా ప్రవేశ పెడతారన్నది కేవలం మోడీ, అమిత్ షాలకు మాత్రమే తెలిసి ఉంటుంది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలకు కూడా వీటిపై సమాచారం ఉండకపోవచ్చు. ఇలా గోప్యత పాటించడం వల్ల వచ్చే లాభం ఏమిటన్నది కూడా వారికే తెలుసు. ఇకపోతే పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కావచ్చని చూచాయగా తెలుస్తోంది. ఇదే సమయంలో సమావేశాలకు ముందుగానే మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ ఉంటుందని సమాచారం వస్తోంది. దీంతో ఎవరు ఉంటారు, ఎవరు పోతారన్న లెక్కల్లో ఎంపిలు ఉన్నారు. ఇది కూడా మోడీ, అమిత్ షాల కనుసన్నల్లోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అందుకే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందుగానే ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని కీలక మంత్రిత్వ శాఖల్లో కొత్త నాయకులకు చోటు కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ వ్యూహరచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షాలు వేర్వేరుగా రాష్ట్రపతిని కలవడం ఈ వార్తలకు బలం చేకూరింది. బీజేపీ సంస్థాగత బృందంలో కూడా నితిన్ నబిన్ నేతృత్వంలో సమూల మార్పులు చేసేందుకు పార్టీ అగ్ర నాయకత్వం జాబితాను ఖరారు చేసింది. ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ పనితీరును మరింత వేగవంతం చేసేందుకు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విద్యాశాఖ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో శక్తికాంత దాస్‌ను తీసుకురావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనురాగ్ ఠాకూర్ తిరిగి మంత్రివర్గంలోకి వచ్చే అవకాశం బలంగా ఉంది. పరీక్షల లీకేజీలు, ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ప్రధాని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్‌ను తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదు. మరోవైపు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రా వంటి మంత్రులు పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లగా, జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టు స్థానాల్లో కొత్త ముఖాలను కేబినెట్లోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్ రాష్ట్రాల నుంచి మరికొందరు సమర్థ నేతలను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉంది. బెంగాల్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో అక్కడి ఎంపీలకు ప్రాధాన్యత దక్కవచ్చు. శివసేన రెబెల్ వర్గం నుంచి ఒకరిద్దరికి, ముఖ్యంగా శ్రీకాంత్ షిండేకు అవకాశం లభించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆప్ రెబెల్ ఎంపీలు రాఘవ్ చద్దా లేదా అశోక్ మిట్టల్

పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. రానున్న రోజుల్లో జరగనున్న కీలక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ మార్పులు దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ త్వరలో కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉండడంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లోనూ మార్పులు ఉండవచ్చు. ముఖ్యంగా తెలంగాణలో ఉన్న ఇద్దరిలో మార్పు ఉంటుందా అన్న చర్చకూడా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మరో కేంద్రమంత్రి పదవి దక్కనుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టిడిపి నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒక్కరు కేబినేట్‌లో ఉన్నారు. ఇప్పటికే ఏపీ నుండి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, మరో అదనపు పదవిని టీడీపీకి కేటాయించే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలంగా ఉండటంతో, కేంద్రంలో మరిన్ని అవకాశాలు దక్కేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. ఒకవేళ మూడో పదవి వస్తే, అది టీడీపీ ఖాతాలోకే వెళ్తుందా లేక జనసేనకు వెళుతుందా, లేక బిజెపికే వెళుతుండా అన్నది చూడాలి. పరిణామం రాష్ట్ర అభివృద్ధికి, కేంద్రంతో సత్సంబంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. మరోవైపు, సామాజిక సమీకరణాలను బట్టి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి మారవచ్చు. మహిళా కోటాలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరును కూడా అధిష్టానం పరిశీలించే అవకాశం ఉంది. కొత్త వారికి అవకాశం ఇస్తారా లేదా అనుభవజ్ఞుల వైపు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి. బిజెపికే ఇస్తే మహిళా ఎంపి పురంధేశ్వరికి ఛాన్స్ దక్కవచ్చని అనుకుంటున్నారు. ఒకవేళ ప్రాంతీయ సమతుల్యత పాటిస్తే, ఉత్తరాంధ్ర లేదా రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యత పెరిగే ఛాన్స్ ఉంది. మంత్రి పదవి దక్కితే ఏపీకి కేంద్ర నిధులు, ప్రాజెక్టుల విషయంలో మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని పార్టీ భావిస్తోంది. మొత్తంగా ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలు, మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లుల వ్యవహారంతో పాటు మంత్రివర్గ విస్తరణ అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. రానున్న రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. బిజెపి వ్యూహం ఎలా ఉందన్నది కూడా తెలియనుంది.

## చెట్ల ఆకులు తింటూ "బిస్లరీ పరిశ్రమ" వద్ద కార్మికుల వినూత్న నిరసన

### 23వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

### తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

### యాజమాన్య వైఖరిపై కార్మికుల ఆందోళన

### కార్మిక శాఖ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

### కార్మికుల హక్కులు కాపాడాలని సిఐటియు డిమాండ్

### డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమం ఉద్ధృతం: అతిమేల మానిక్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 03:** పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ పరిశ్రమ వద్ద తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ కార్మికులు చెట్ల ఆకులు తింటూ వినూత్నంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిస్లరీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు, సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. సమ్మెలో పాల్గొన్న కారణంగా కార్మికులను అక్రమంగా విధుల నుంచి తొలగించారని ఆరోపించారు. కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతనాలను కూడా చెల్లించలేదని పేర్కొన్నారు. శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న కార్మికులను ఆందోళన విరమింపజేసేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కార్మిక చట్టాల అమలులో సంబంధిత అధికారులు స్పందించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తొలగించిన కార్మికులను బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రాజు, యూనియన్ జనరల్ సెక్రటరీ శేఖర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, నవీన్, అజయ్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆరోపణలపై బిస్లరీ యాజమాన్యం స్పందన అందాల్సి ఉంది.

## ప్రమాదంలో తక్షశిల పురావస్తు సంపద

### ఆందోళన వ్యక్తం చేసిన యునెస్కో

### అక్కడ చేపట్టిన పనులను ఆపాలని పాక్‌కు ఆదేశం

అవిభక్త భారతదేశంలో తక్షశిల ఓ విశ్వవిద్యాలయం. ఆర్య చాణక్యుడు అక్కడ ఏర్పటు చేసిన విశ్విద్యాలయం అప్పట్లోనే ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. అయితే భారత్‌పై విదేశీ దండయాత్రల్లో దీనిని కూడా ధ్వంసం చేశారు. చివరు దేశ విభజనలో అది పాక్ భూభాగంలోకి వెళ్లింది. ఇప్పుడు అక్కడి పురావస్తు సంపద ప్రమాదంలో పడిందని యునెస్కో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్‌లోని ప్రాచీన పురావస్తు క్షేత్రం తక్షశిలలో ప్రభుత్వం చేపట్టిన సంరక్షణ పనులపై యునెస్కో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న ఈ చారిత్రక కట్టడాల్లో చేపట్టిన పనులు అసలు నిర్మాణాల ప్రామాణికత, చారిత్రక విలువను దెబ్బతీసేలా ఉన్నాయని హెచ్చరించింది. ఈ మేరకు పనులను వెంటనే నిలిపివేయకపోతే తక్షశిలను 'వరల్డ్ హెరిటేజ్ ఇన్ డేంజర్' జాబితాలో చేర్చడంతో పాటు, అవసరమైతే ప్రపంచ వారసత్వ హోదానూ రద్దు చేస్తామని పాకిస్థాన్ అధికారులను హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని రావల్పిండి జిల్లాలో ఉన్న తక్షశిల.. దక్షిణాసియాలోనే అత్యంత ప్రాచీన బౌద్ధ విద్యా కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. మెసోలిథిక్ కాలానికి చెందిన గుహ, నాలుగు ప్రాచీన పట్టణాల అవశేషాలు, బౌద్ధ విహారాలు, మసీదు, మదరసా వంటి

నిర్మాణాలతో ఈ ప్రాంతం విశేష చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉంది. భారత ఉపఖండంలోని పట్టణ నాగరికత అభివృద్ధికి తక్షశిల ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందని యునెస్కో పేర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఓ సందర్శకుడు తక్షశిలలో జరుగుతున్న పనులకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ప్యారిస్‌లోని పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి కార్యాలయానికి పంపించాడు. అసలు రాతి గోడలను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టడం, పాత గోడల ఎత్తు పెంచడం వంటి చర్యలు చారిత్రక కట్టడాల ప్రామాణికతకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో జూన్ 12న యునెస్కో ప్రతినిధులు, పాకిస్థాన్ పురావస్తు శాఖ, జాతీయ వారసత్వ మంత్రిత్వ శాఖ అధికారులు కలిసి తక్షశిల మ్యూజియాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మొహ్రా మొరాడు, సిర్కాప్ ప్రాంతాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి సాంకేతిక పత్రాలను పంజాబ్ పురావస్తు శాఖ సమర్పించలేకపోయినట్లు సమాచారం. అంతేకాకుండా ప్రపంచ వారసత్వ కట్టడాల గోడలను సిమెంట్‌తో నిర్మించడం, పురాతన గోడల స్థానంలో కొత్త రాతి నిర్మాణాలు చేపట్టడం, గోడల ఎత్తును పెంచడం వంటి చర్యలు యునెస్కో నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. పాత రాళ్లకు, కొత్త నిర్మాణ సామగ్రికి మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోందని తెలిపారు. ప్రపంచ వారసత్వ కట్టడాల్లో ఇటువంటి మార్పులు చేయడం తీవ్ర ఉల్లంఘనగా పరిగణిస్తామని యునెస్కో స్పష్టం చేసింది.

# రైతుల కోసం షాద్ నగర్ ఎమ్మెల్యే...

## గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు – 2 భూ బాధితులకు ఊరట,,,!

## ఎకరానికి రూ.40 లక్షలు, హెచ్ఎండిఏ పరిధిలో ఒక ప్లాటు...!

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సమక్షంలో కుదిరిన కీలక ఒప్పందశీ..!





**కక్రైమ్ మిర్రర్ :కొందుర్గ్:-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు--2 నిర్మాణానికి సంబంధించి షాద్ నగర్ నియోజక వర్గంలో భూములు కోల్పోతున్న రైతులకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం వెలువడింది. షాద్‌నగర్ నియోజకవర్గంలోని చుక్కమెట్టు, ముటుపూరు, ఉమ్మెంతాల, లాలాపేట, తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామాల మీదుగా రోడ్డు నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతుల తరపున అధికారులతో విస్తృతంగా చర్చలు జరిపారు. గతంలో అధికారులు ఆయా గ్రామాల్లో సర్వేలు నిర్వహించి, భూ సర్వే నంబర్లను ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించగా, రైతుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వంతో చర్చలు జరిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, షాద్‌నగర్ ఆర్డీఓ సరిత తదితర అధికారుల సమక్షంలో రైతులతో కలిసి సుమారు మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు, ప్రభుత్వ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని ఎకరానికి రూ.40 లక్షల నష్టపరిహారంతో పాటు హెచ్ఎండిఏ పరిధిలో ఒక ప్లాటు కేటాయించే విధంగా అంగీకారానికి వచ్చినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయంతో భూములు కోల్పోతున్న రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంతో చర్చలు జరిపి మెరుగైన నష్టపరిహారం సాధించిపెట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రైతులు ధన్యవాదాలు తెలిపారు, ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, షాద్‌నగర్ ఆర్డీఓ సరిత, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి, కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొవ్వూరి పురుషోత్తం రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు


# పాలసంఘం పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామం పాలసంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చికినమెట్ల భిక్షం,డైరెక్టర్లుగా ఎన్నికైన మందుల కృష్ణయ్య, కొండ వెంకటేశంలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన పాలసంఘం పాలకవర్గం సభ్యులు స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవగా అభినందించి మాట్లాడారు.రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ పాలసంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందు కు కృషి చేయాలని సూచించారు. పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందించడమే నూతన పాలకవర్గం ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ గడకారి సైదులు, మాజీ ఉపసర్పంచ్ సురిగి లింగస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండె శ్రీశైలం,పాలసంఘం మాజీ చైర్మన్ గుమ్మి వెంగల్ రెడ్డి, వార్డు సభ్యులు ఎరసాని ఎల్లయ్య, నాయకులు వలిగొండ నర్సింహ, టేకుల నర్సిరెడ్డి, బియ్యపు వెంకటేశం, బండ శేఖర్, కొండె వెంకటేష్, సురిగి జంగయ్య, బాతరాజు శ్రీను,ముదుపు వెంకట్ రెడ్డి, ఆదె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


## తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




**కూకట్ పల్లి, జూలై 03, (క్రైమ్ మిర్రర్):** తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి క్యాంపస్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, తెలుగు సంస్కృతి పరిరక్షకులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. విద్యార్థులు క్యాంపస్‌లో శాంతియుతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, దాదాపు 30 మందికి పైగా పోలీసులు లాఠీలతో క్యాంపస్‌లోకి ప్రవేశించి మోహరించారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. “మేము విద్యార్థులమా? లేక రౌడీలు, కబ్జాదారులు, సంఘవ్యతిరేక శక్తులమా?” అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ వ్యక్తికి మద్దతుగా వ్యవహరించడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.దాదాపు 2,500 మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రైవేట్ వ్యక్తుల ప్రభావం నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ తెలుగు, సంస్కృతిక ద్రోహి తిరుమల రావు వ్యక్తిగత సామగ్రిని వెంటనే క్యాంపస్ నుంచి తొలగించాలని, ఆద్యకళ ఆక్రమణలో ఉన్న గదులను తక్షణమే తెలుగు విశ్వవిద్యాలయానికి అప్పగించాలని కోరారు.తెలుగు భాష, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి క్యాంపస్‌లోనే కొనసాగాలని, దానిని పరిరక్షించి అభివృద్ధి చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిరక్షణ సమితి సభ్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, బాచుపల్లి మరియు వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోని విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు కూడా ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. నాంపల్లి క్యాంపస్‌ను పరిరక్షించాలని, తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లిలోనే కొనసాగాలని వారు డిమాండ్ చేశారు. అలాగే తిరుమలరావు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విశ్వవిద్యాలయ పరిరక్షణ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.”తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడుకుందాం -- నాంపల్లిలోనే కొనసాగిద్దాం, పరిరక్షిద్దాం, అభివృద్ధి చేద్దాం” అనే నినాదాలతో మొదటి రోజు రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగాయి.



## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జె పాండు


**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల ఎంపీడీవో జె పాండు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాదులో విధులు నిర్వహించిన ఆయన చిట్యాల మండలానికి బదిలీ చేయగా నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు కార్యాలయంలో అధికారులు సిబ్బంది పాండును మర్యాదపూర్వకంగా స్వాగతించారు అనంతరం కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, అభివృద్ధి పనులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గ్రామపంచాయతీల పాలన కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు

## విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి



**(నూతనకల్ క్రైమ్ మిర్రర్):** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 10 తేదీన జరిగే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి పిడమర్తి భరత్ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, విద్యాశాఖ ని ఇప్పటివరకు మంత్రి కేటాయించలేదని, 24 వేల ప్రభుత్వ పాఠశాలను 4,000 కుదింపు చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని అరికట్టడానికి ఫీజులు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వేల కోట్లను విడుదల చేయాలని, అలాగే అద్దె భవనంలో కొనసాగుతున్న హాస్టల్స్, మరియు, గురుకుల సొంత భవనాలు నిర్మించాలని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సకాలం యూనిఫామ్స్ అందించాలని, ప్రైవేట్ కార్పొరేట్ లో బుక్స్, టై, బెల్ట్, షూ, విచ్చలవిడిగా అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, నూతన విద్యా విధానం 2020ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 10 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్తంగా బందును ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు యజమాన్యం స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు చింటూ, మహేష్, సాయి, సందీప్, మని, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం ఎన్నికలలో నామినేషన్ దాఖలు



**సశీస్థాన్ నారాయణపురం, జూలై 03(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రవ్యాప్తంగా చేనేత సహకార సంఘాల ఎన్నికలలో భాగంగా సశీస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘ ఎన్నికలలో కార్యవర్గ సభ్యుని పదవికి శుక్రవారం రోజు ఎన్నికల అధికారి కె.ప్రవీణ్ కుమార్ కు నామినేషన్లు దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నారాయణపురం చేనేత సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పారిశ్రామికలందరికీ ప్రభుత్వం పరంగా వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైనంత వారందరికీ ఇప్పించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి..

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.. వనమహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటాలి

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

### వనమహోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని పిలుపు

### భావితరాల కోసం మొక్కలు నాటి, సంరక్షిస్తూ వాతావరణ మార్పులకు శాశ్వత పరిష్కారం

### సత్తుపల్లి జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించి వనమహోత్సవ భారీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భావితరాల సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. శుక్రవారం ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో విద్యార్థులు, యువత, ప్రజలతో జేవీఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనమహోత్సవ సభలో నిర్వహించిన కార్యమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంబించారు. ముందుగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జానపద కళాకారుల ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇంత భారీ స్థాయిలో, ఉత్సాహభరితంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఉత్సాహం కలిగించిందని, ప్రజల భాగస్వామ్యం కలిగిన కార్యక్రమాన్ని చూస్తున్నానని సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వనమహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, అది ఒక పండుగగా, సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. దీపావళి, దసరా, సంక్రాంతి వంటి పండుగలను ఎలా ఆనందంగా జరుపుకుంటామో, అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా పండుగలా నిర్వహించా లని పిలుపునిచ్చారు. చరిత్రలో చక్రవర్తి అశోకుడు ఒక వృద్ధుడు మొక్కలు నాటుతున్న దృశ్యాన్ని చూసి, తన కోసం కాకుండా భావితరాల కోసం మొక్కలు నాటుతున్నానన్న ఆ వృద్ధుడి మాటలతో స్ఫూర్తి పొంది తన రాజ్యం అంతటా రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందని, యూరప్‌లోని జర్మనీ వంటి దేశాల్లో కూడా తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా రహదారులు దెబ్బతినడం, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం, విచ్చలవిడిగా వనరులను వినియోగించడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. చెట్లు, పక్షులు, నేల, నీటి వనరులు, జీవ వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా మాత్రమే భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడమూ అంతే ముఖ్యమని అన్నారు. వనమహోత్సవం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భావితరాల భవిష్యత్తును కాపాడే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర అత్యంత కీలకమని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఇంటి వద్ద, విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు అమూల్యమైన ఆస్తి అని, ప్రకృతిని కాపాడితేనే ప్రకృతిమనలను కాపాడుతుందని, పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన సమాజం, సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం విద్య, అభివృద్ధి, సామాజిక చైతన్యంలో ముందంజలో ఉందని, ఈ భారీ వనమహోత్సవ ర్యాలీ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ భాధ్యులు మట్టా దయనంద్, ప్రజాప్రతి నిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థి చదువుకు ఎన్నారై ఆర్థిక చేయూత

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల పరిధిలోని పెదనేమీల గ్రామానికి చెందిన గడ్డమీది గణేష్ 2024-25 సంవత్సరం 10 వ తరగతి లో స్కూల్ ఫస్ట్ వచ్చాడు. ఇటీవల గణేష్ తండ్రి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు. దీనితో గణేష్ చదువులకు ఆటంకం కలగకుండా పెదనెమిల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు హరికృష్ణ చొరవ తీసుకుని అమెరికాలో ఉంటున్న మిర్యాల గ్రామానికి చెందిన తూమాటి రమా భీష్మ కు విషయం తెలిపాడు. స్పందించిన తుమాటి రమా భీష్మ తల్లి కత్తురోజు పద్మమ్మ పేరు మీద ఇంటర్ చదువుకు కావాల్సిన ఫీజు 90 వేలు చెల్లించటానికి ముందుకు వచ్చారు. ఇదే విద్యార్థికి ఇంటర్ ప్రథమ సంవత్సరం పీజు 50 వేలు చెల్లించి నట్లు తెలిపారు. కాలేజీ పీజును తన అన్న కత్తురోజు. హరికృష్ణ ద్వారా విద్యార్థి కి అతని తండ్రికి చెక్కును అందజేశారు. గత ఐదు సంవత్సరాల నుండి నిరుపేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నానని ఆమె తెలిపారు.

## ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడి... 100 కిలోల పటిక స్వాధీనం

### అక్రమ పటిక రవాణాపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం

### ఒకరు అరెస్ట్,మరో నిందితుడు పరారీ



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలంలో అక్రమంగా పటిక రవాణా చేస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని కారులో తరలిస్తున్న 100 కిలోల పటికను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్ఐ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బృందం వాహనం ను అదుపులోకి తీసుకుని పరిశీలించగా అందులో సుమారు 100 కిలోల పటిక లభించినదనీ, అట్టి వ్యక్తి షేక్ రియాజ్ ను విచారించగా అతను, కొత్త తండాకు చెందిన బానోతు బాలాజీ తండ్రి బాబు తో కలిసి గత నెల రోజులుగా సారా తయారీ కై పటిక వ్యాపారం ను చేస్తున్నానని తెలిపారన్నారు. అట్టి వ్యక్తి పాలకీడు మండలం కోమటి కుంటకు చెందిన షేక్ రియాజ్ ను అదుపులోకి తీసుకుని పటికను సీజ్ చేసి కారు ను స్వాధీనం చేసుకోవడమైనది తెలిపారు. ఈ సందర్భంగా ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి పరారైనట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కారు, పటికను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో అక్రమ పటిక రవాణా, నిల్వ, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

## ఎస్‌సి సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా మధారు శంకర్ నియామకం...




**దేవరకొండ టౌన్ జులై 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి..:** ఎస్‌సి సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్ ఒ తెలంగాణ) జాతీయ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మధారు శంకర్ ని నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు సంఘం ప్రకటించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. సంఘ రాజ్యాంగం, నియమాలు, నిబంధనలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం అంకితభావంతో పనిచేయాలని జాతీయ అధ్యక్షులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మధారు శంకర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి జాతీయ అధ్యక్షులు శ్రీ తీగల అశోక్ కుమార్ కి, రాష్ట్ర కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ జిల్లాలో సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ, ఎస్‌సి సమాజ హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

### కుల్కచర్ల పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై నూతన పాలకవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన చైర్మన్ బొలుసాని భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్ గార్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన పాలకవర్గం రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ,సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, చౌడపూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ పాలకవర్గ సభ్యులు సెల్మిల్ల ఆనందం, గొల్ల చిన్నయ్య, దామోదర్ రెడ్డి, గొల్ల మానెమ్మ, వెంకటయ్య, చెన్నయ్య, బోయిని కృష్ణయ్య, ఎరుకలి హనుమంతు, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాస్ బాబు



**కూకట్ పల్లి, జూలై 03 (క్రైమ్ మిర్రర్):** నూతనంగా ఏర్పడిన వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కిలారు శ్రీనివాస బాబు శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అధికారిక పూర్వకంగా ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన కిలారు శ్రీనివాస బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మరోసారి రుజువైందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో నూతనంగా ఏర్పడిన వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కు, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, పిసిసి ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ లతో పాటు తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయకుండా డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ పటిష్టకు కృషి చెస్తానన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 23 సంవత్సరాల వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శోభన్ తెలిపిన వివరాల ప్రకారం భూపేష్ నగర్ లో అద్దె నివాసంలో ఉంటున్న కోతులవత్ గోపి, తండ్రి ఇథిరామ్, వయస్సు 23 ఈనెల 1న ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదని, కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, అందులో భాగంగా గోపి మొబైల్ తనిఖీ చేయగా అనేక లోన్ యాప్‌లు కనుగొనబడ్డాయని ఆర్థిక ఇబ్బందులు లేదా లోన్ యాప్ ఏజెంట్ల వేధింపుల వల్ల కలిగిన మానసిక ఒత్తిడి కారణంగా అతను వెళ్లిపోయి ఉండవచ్చని అనుమానిస్తు, వ్యక్తిని ఎవరైనా చూసినా లేదా అతని ఆచూకీ గురించి ఏదైనా సమాచారం తెలిసినా, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 8712662646, 8712662708 ఫోన్ నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# 22 విద్యార్థులకు గ్రేస్ మార్కులు మంజూరు

## విద్యార్థుల విజయంగా అభివర్ణించిన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం హర్షం



**కూకట్ పల్లి, జూలై 03 (క్రైమ్ మిర్రర్):** ఆర్–22 నిబంధనల కింద చదువుతున్న ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు గ్రేస్ మార్కులను మంజూరు చేస్తూ విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయాన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎస్పీఎఫ్) హర్షం వ్యక్తం చేసింది. వేలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారికి ఎంతో ఊరటనిచ్చేదిగా ఉంటుందని ఫోరం పేర్కొంది. అలాగే గ్రేస్ మార్కులను మంజూరు చేసిన పరీక్షల విభాగం అధికారులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఆర్–22 విద్యార్థులకు గ్రేస్ మార్కులు అమలు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం గత కొంతకాలంగా నిరంతరం కృషి చేస్తూ వచ్చింది. ఈ అంశంపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చే దిశగా ఎప్పటికప్పుడు అధికారులతో చర్చలు జరిపి, సమస్య పరిష్కారానికి కృషి చేసింది. గ్రేస్ మార్కుల మంజూరుతో ఇప్పటి వరకు కొన్ని సబ్జెక్టుల్లో స్వల్ప మార్కుల తేడాతో డిగ్రీ పూర్తి చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేలాది మంది విద్యార్థులకు ఉపశమనం లభించనుంది. అంతేకాకుండా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందడం, ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవడం, పోటీ పరీక్షలకు అర్హత సాధించడం వంటి అంశాల్లో ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా మారనుందని ఎస్పీఎఫ్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ అధ్యక్షుడు రాహుల్ నాయక్ మాట్లాడుతూ, ఆర్–22 గ్రేస్ మార్కుల అంశంపై మొదటి నుంచి చివరి వరకు తమ సంస్థ విద్యార్థుల తరఫున నిరంతరం పోరాటం చేసిందన్నారు. విద్యార్థుల సమస్యలను విశ్వవిద్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎప్పటికప్పుడు ఫాలోఅప్ నిర్వహించడం వల్లే సానుకూల నిర్ణయం సాధ్యమైందని చెప్పారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి గ్రేస్ మార్కులను ఆమోదించిన పరీక్షల విభాగం డైరెక్టర్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం ఎస్పీఎఫ్ ఇదే నిబద్ధతతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎస్పీఎఫ్ నాయకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం తీసుకున్న ఈ నిర్ణయం వేలాది మంది ఆర్–22 విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యను సానుకూలంగా పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం తమ సంస్థ భవిష్యత్తులో కూడా నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీను, సాగర్, జయరాం, ఆనంద్, వసంత్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆర్–22 నిబంధనల కింద చదువుతున్న వేలాది మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయడంతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునే అవకాశం లభించనుందని ఎస్పీఎఫ్ అభిప్రాయపడింది.

# కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో హై బీమ్ లైట్లపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం

### రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉంది

### ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానయ్య



**కూకట్ పల్లి, జూలై 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, సురక్షితమైన డ్రైవింగ్‌కు ప్రాధాన్యత కల్పించే లక్ష్యంతో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు హై బీమ్ లైట్ల వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు, కానిస్టేబుళ్లు, ఎస్సీఎస్సీ వాలంటీర్లు శ్రీనివాస్ బెల్లం, బ్రహ్మయ్య, శ్రీనివాస రెడ్డి, కృష్ణారావు, వెంకటరెడ్డి, అలాగే హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్‌కు చెందిన వాలంటీర్లు కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులతో నేరుగా మాట్లాడిన అధికారులు, రాత్రి వేళల్లో అనవసరంగా హై బీమ్ లైట్లను ఉపయోగించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాల డ్రైవర్లకు చూపు మందగించి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. అవసరం ఉన్న సందర్భాల్లో మాత్రమే హై బీమ్‌ను ఉపయోగించాలని, సాధారణంగా లో బీమ్‌తోనే ప్రయాణించడం రోడ్డు భద్రతకు ఎంతో మేలు చేస్తుందని సూచించారు. అదేవిధంగా నగర ప్రాంతాల్లో, ముఖ్యంగా రద్దీగా ఉండే రహదారులపై హై బీమ్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు వాహనదారులకు హై బీమ్ వల్ల కలిగే ప్రమాదాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహ రించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ, "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉంది. కాబట్టి అవసరం లేనప్పుడు హై బీమ్ లైట్లను ఉపయోగించకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితమైన ప్రయాణాన్ని అందరూ అలవాటు చేసుకోవాలి" అని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ 8వ వార్షికోత్సవ వేడుకలు

### ఏఐ ఆధారిత 'ఆరా' నిర్ధారణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కసిరెడ్డి నారాయణరెడ్డి



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** డాక్టర్స్ డే సందర్భంగా ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ 8వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే డాక్టర్ కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కృత్రిమ మేధస్సు ఆధారిత 'ఆరా' నిర్ధారణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్య సేవలకు అనుసంధానం చేయడం ద్వారా రోగులకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ఆరోగ్య రంగంలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించాలని ఆకాంక్షించారు.డాక్టర్స్ డే సందర్భంగా వైద్య వృత్తిలో సేవలందిస్తున్న వైద్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో వైద్యుల సేవలు ఎంతో విలువైనవని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, ప్రముఖ రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ బాలరాజు నాయుడు, ఆస్పత్రి వైద్య సంచాలకులు డాక్టర్ పి. రవికిరణ్, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాలకవర్గం

**సంస్థాన్ నారాయణపురం, జూలై 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 26 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు, గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 1వ వార్డు 5వ వార్డులలో శంకుస్థాపన చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , పాలకవర్గం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, ఏఈ దివ్య, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ, పట్నం బాలకృష్ణ, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగా ప్రశాంతి రమేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రత్తిపెల్లి యాదయ్య, చిలుకూరి శీను, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్, కారోబార్ పున్నం యాదగిరి, బద్దం గిరి, పెద్దగోని వెంకటయ్య, వడ్డేపల్లి శివ, రేవనపల్లి గోపాలు, కొమిశెట్టి ప్రవీణ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్‌యూఐ "ఛత్రోంకీ గూంజ్" కార్యక్రమం.. విద్యార్థుల సమస్యలపై ముఖాముఖి చర్చ

### ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్



**కూకట్ పల్లి, జూలై 03 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ఎస్‌యూఐ తెలంగాణ ఆధ్వర్యంలో "ఛత్రోంకీ గూంజ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యక్రమ సమన్వయకర్త, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వెంకట్ బాల్మూరి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకంత్తలు నియోజకవర్గంలోని పలు కళాశాలలను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, తరచూ చోటుచేసుకుంటున్న ప్రశ్నపత్రాల లీకేజీలు, ఉన్నత విద్యలో నాణ్యత, నిరుద్యోగ సమస్య, విద్య పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాల కొరత, యువత భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి వంటి అంశాలను విద్యార్థులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యా వ్యవస్థ మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో, విద్యార్థి కేంద్రంగా ఉండేలా సంస్కరణలు చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ, "ఛత్రోంకీ గూంజ్" కేవలం ఒక అవగాహన కార్యక్రమం కాదని, దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జాతీయ స్థాయి విద్యార్థి ఉద్యమమని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, పారదర్శక పరీక్షా విధానం, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు, విద్యా వ్యవస్థలో బాధ్యతాయుతమైన పాలన కోసం విద్యార్థులను ఒక వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు, విద్యా రంగంలో సమగ్ర సంస్కరణలు అమలయ్యే వరకు రాష్ట్రంలోని ప్రతి కళాశాల, ప్రతి క్యాంపస్‌లో విద్యార్థుల అభిప్రాయాలను సేకరిస్తూ, వారి గొంతుకను ప్రభుత్వానికి వినిపించేలా ఎన్ఎస్‌యూఐ తన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యా రంగానికి సంబంధించిన పలు సమస్యలు, సూచనలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# పిట్లం అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను అందజేసిన పిట్లం లయన్స్ క్లబ్




**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిట్లం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ కు శుక్రవారం కుర్చీలను ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవీసింగ్,పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ టీచర్,కోశాధికారి బాలు,జోన్ చైర్మన్ నారాయణ,డిస్ట్రిక్ట్ చైర్మన్ వేణుగోపాల్,అంగన్వాడి టీచర్ ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ ఆయురారోగ్యాలతో, దీర్ఘయుష్షుతో దేశానికి, పార్టీకి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెయిన్‌బో స్కూల్‌లో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం ఘనంగా నిర్వహణ

## దోమల నివారణపై అవగాహన కల్పించిన అధికారులు






**కూకట్ పల్లి, జూలై 03 (క్రైమ్ మిర్రర్) :** దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో పాపిరెడ్డి నగర్‌లోని రెయిన్‌బో స్కూల్ ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సునీత, లక్ష్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి, ఎంటమాలజీ విభాగానికి చెందిన నరేష్, వైద్యాధికారి నాగేష్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలు, కుండీలు, కూలర్లు, టైర్లు వంటి వాటిని ఖాళీ చేసి శుభ్రపరిస్తే దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఆమె పేర్కొన్నారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం "ఫ్రైడే డ్రై డే"ను తప్పనిసరిగా పాటించి తమ ఇల్లు, కాలనీని దోమల రహితంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నివారించగలమన్నారు. రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ద్వారా ప్రతి ఇంటికీ ఆరోగ్య సందేశాన్ని తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి నాగేష్ మాట్లాడుతూ, వారానికి ఒక రోజు కేవలం పది నిమిషాలు కేటాయించి నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి శుభ్రం చేస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని వివరించారు. దోమల లార్వా పెరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంటమాలజీ విభాగానికి చెందిన నరేష్ దోమల ఉత్పత్తి ప్రాంతాలను గుర్తించడం, లార్వా నియంత్రణ పద్ధతులు, ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు "ప్రతి శుక్రవారం -- ఫ్రైడే డ్రై డే"ను పాటిస్తూ దోమల నివారణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పాపిరెడ్డి నగర్ ప్రాంత ప్రజల్లో దోమల నివారణ, పరిశుభ్రత, ప్రజారోగ్యంపై విస్తృత అవగాహన ఏర్పడింది. కార్యక్రమంలో నేతలు పేర్ని ధర్మారావు, తాటి కిరణ్, ఏ ప్రభాకర్, సిహెచ్ సత్యనారాయణ, రెడ్డి, జి వసంత రెడ్డి, జాలశంకర్ రెడ్డి, పి. లక్ష్మణ్, గోపాల్, దాకూరి తిరుపతిరెడ్డి, బాల నరసింహ, పి లక్ష్మ, ఎస్ సులోచన తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

### రూ.4 వేల విలువగల బుక్స్ అందించిన లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ గౌడ్

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్పీఎచ్ఎస్ నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన, లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో లయన్ క్లబ్ సభ్యులు కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ఆర్థిక సహాయంతో నూతనంగా ఆరవ తరగతిలో చేరిన విద్యార్థులకు సుమారు రూ.4,000 విలువైన చేతిరాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు చేతిరాత పుస్తకాల ద్వారా తమ చేతిరాతను మెరుగుపరుచుకుని, చదువులో రాణిస్తూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివి భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే నూతనంగా 75 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెరుగుతుందని అనడానికి నిదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, జి.ఎం.టి చిత్రం విశ్వనాథ్, లాయర్ విశ్వనాథ్, బాల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి కృష్ణవేణి, విమల, శీను సార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వానదేవత సహిత కాటంరాజు విగ్రహ ప్రతిష్టాపన

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్





**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వానదేవత సహిత కాటంరాజు స్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యా. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అనంతరం భక్తులను, గౌడ సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, బావితరాలకు అందించడంలో బండ్లగూడ జాగీరు గౌడ సంఘం చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాటం రాజు, వానదేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. గౌడ సామాజిక వర్గ అభివృద్ధికి, వారి సంక్షేమానికి తనవంతు సహకారం, ప్రభుత్వ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సుమన్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెరువు మరియు గౌరారం ప్రాథమికోన్నత పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గత సంవత్సరంలో నమోదు అయిన సంఖ్య కంటే ఈ సంవత్సరం నమోదు సంఖ్య పెంచే విధంగా చూడాలని పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ గుర్తింపు హాజరు అందరూ సరైన సమయంలో హాజరు వేసేలా చూడాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి పిల్లల అభ్యసన స్థాయి పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు కొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుంక్య, శంకర్, సిబ్బంది మధుసుధన్, అరుణ్ కుమార్, జ్యోతి లక్ష్మి, హన్మండ్లు, కృష్ణ రెడ్డి, ఎల్లయ్య, ధనుంజయ్, సంధ్య, సిఆర్పి గోపాల్ ఠాకూర్ పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో గందరగోళం

### ఆన్‌లైన్ విధానంతో ప్రజల అవస్థలు

### ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణ్‌రావు



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 ప్రక్రియ క్షేత్రస్థాయిలో పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి, ఇంటి నుంచే మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారమ్ పూరించేలా కొత్త గైడ్‌లైన్స్‌ను అధికారులు అందుబాటులోకి తెచ్చారన్నారు. అయితే, ఈ ఆన్‌లైన్ విధానంపై సరైన అవగాహన లేకపోవడంతో స్థానిక ప్రజలు దరఖాస్తులు నింపలేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. మరోవైపు, ప్రస్తుతం ఓటరుగా నమోదైన వారికి మాత్రమే ఆఫ్‌లైన్ ఫారమ్‌లను విడుదల చేశారన్నారు. బూత్ లెవెల్ అధికారులకు అందించిన బూత్ లిస్ట్, యాప్ సహకారంతో ఓటర్ల ఫోటోలు, ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, సంబంధిత ఓటర్ల ఇండ్ల అడ్రస్‌లను కనుగొనడం అధికారులకు కత్తిమీద సాములా మారిందన్నారు. దీనివల్ల వారికి కేటాయించిన సమయం కాస్తా ముగిసిపోతోందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి కొత్త ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఎప్పుడు ఇస్తారు? మళ్లీ పేర్లు ఎప్పుడు నమోదు చేసుకోవాలో తెలియక కొత్త ఓటర్లు తీవ్ర కలత చెందుతున్నారన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా కాకుండా, స్థానిక బస్తీలు మరియు కాలనీల వారీగా ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. పాత, కొత్త అనే తారతమ్యాలు లేకుండా స్థానికంగా నివాసం ఉంటున్న వారందరి పేర్లను నమోదు చేసేలా బూత్ లెవెల్ అధికారులకు ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ గందరగోళానికి తెరదించి, ప్రక్రియను మరింత సులభతరం చేయాలని నియోజకవర్గ ప్రజలు, సామాజిక ప్రతినిధులు ఎన్నికల సంఘాన్ని కోరుతున్నారన్నారు.

## సినిమా ఫక్కీలో తప్పించుకున్న గంజాయి కేస్ నిందితుడు

### హర్యానా సరిహద్దుల్లో వేటాడి పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ కస్టడీ నుంచి అత్యంత నాటకీయంగా తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర గంజాయి నిందితుడు ముజఫర్‌ను సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ప్రాణాలకు తెగించి పరారైన నిందితుడిని హర్యానా సరిహద్దుల్లో చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కొద్దిరోజుల క్రితం నార్సింగి పోలీసులు భారీ ఎత్తున గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ముజఫర్ అనే నిందితుడిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం అతడిని స్టేషన్‌లో ఉంచగా, పోలీసుల కన్నుగప్పి బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. అక్కడ కిటికీ అద్దాలను పగలగొట్టి, ఆ సందులో నుంచి దూకి అత్యంత నాటకీయంగా పోలీస్ కస్టడీ నుంచి పరారయ్యాడు. అత్యంత భద్రత ఉండే పోలీస్ స్టేషన్ నుంచే నిందితుడు తప్పించుకోవడంతో సైబరాబాద్ పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది. నిందితుడి ఆచూకీ కోసం సీపీ రమేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సాంకేతిక పరిజ్ఞానం, సెల్ ఫోన్ సిగ్నల్స్, నిఘా వర్గాల సమాచారంతో నిందితుడి కదలికలను పోలీసులు నిరంతరం పర్యవేక్షించారు. ఈ క్రమంలో నిందితుడు ముజఫర్ తన భార్యతో కలిసి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీకి పారిపోతున్నట్లు పక్కా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే సైబరాబాద్ ప్రత్యేక బృందాలు అలర్ట్ అయ్యి నిందితుడిని వెంబడించాయి. హర్యానా సరిహద్దుల వద్ద నిందితుడిని, అతని భార్యను పోలీసులు విజయవంతంగా చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**తప్పు చేస్తే సిబ్బందిపైనా చర్యలు- సీపీ రమేష్ హెచ్చరిక**

ఈ సందర్భంగా సీపీ రమేష్ గారు మాట్లాడుతూ దితుడు ఎంతటి చాకచక్యంగా తప్పించుకున్నా, అంతే వేగంగా సాంకేతికతను ఉపయోగించి హర్యానాలో పట్టుకోవడం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, డ్రగ్స్, గంజాయి ముఠాలపై కఠిన చర్యలు ఉంటాయి అని స్పష్టం చేశారు. అలాగే, పోలీస్ స్టేషన్ నుంచి నిందితుడు పారిపోయే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక పోలీస్ సిబ్బందిపై కూడా అంతర్గత విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.



## జన చైతన్య కాలనీ సమస్యల పరిష్కారానికి చొరవ

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతిపత్రం

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ చిత్రపురి కాలనీ పరిధిలోని జన చైతన్య కాలనీలో ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రత్యేకంగా స్పందించారు. సమస్యల తీవ్రతను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వారు రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ని, అలాగే నార్సింగి సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ని కలిసి విడివిడిగా వినతిపత్రాలు సమర్పించారు. కాలనీలో దెబ్బతిన్న రోడ్ల స్థానంలో కొత్తగా సిమెంట్ లేదా బీటీ రోడ్లను నిర్మించాలి, వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మెరుగుపరచాలి, కాలనీలోని ప్రతి ఇంటికీ నిరంతరాయంగా రక్షిత తాగునీటి సరఫరాను అందించాలన్నారు. కాలనీ వాసులందరి సంక్షేమం, భద్రత, కాలనీ సర్వాంగీణ అభివృద్ధి కొరకు తమ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని ఈ సందర్భంగా ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య కాలనీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ వి.వంశీ కృష్ణ, జనరల్ సెక్రటరీ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి.రామానధం ఉన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి, వినతిపత్రం సమర్పణ ప్రక్రియను ముందుండి నడిపించినందుకు గాను ముఖ్య నాయకులు, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి , నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీ శ్రీ , గంగాధర్ , శ్రీరాములు , శ్రవణ్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాఘవేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం నుంచి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఫౌండేషన్ చైర్మన్ టాస్కర్ సిఓఓ సుదిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆహ్వానించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని శుక్రవారం సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ పి.సి.సి సబ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డి.సి.సి జిల్లా ఉపాధ్యకులు భూపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు విజయ్ కుమార్ రెడ్డి, యాట నరసింహ, పట్టణ అధ్యకులు రాహుల్, సీనియర్ నాయకు సురభి వెంకటేశ్వర్ రావు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన

## యుద్ధప్రతిపాధికన సమస్యను పరిష్కరించిన బల్దియా అధికారులు

## చెత్తచెదారాలను తొలగించి, రోడ్లను శుభ్రం చేసి బ్లీచింగ్ వేశారు



క్రైమ్ మిర్రర్

శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో పడకేసిన పారిశుధ్యం

సిబ్బంది కొరతతో ప్రజల తీవ్ర ఇబ్బందులు




**గండిపేట(క్రైం మిర్రర్):** చెత్తచెదారాలతో కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించింది. క్రైమ్ మిర్రర్ పత్రికలో వచ్చిన కథనానికి బల్దియా అధికారులు స్పందించారు. శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో పడకేసిన పారిశుధ్యం అనే శీర్షికను శుక్రవారం క్రైం మిర్రర్ పత్రికలో కథనం ప్రచురితమైంది. గత అనేక రోజులుగా ప్రజలు పడుతున్న పారిశుధ్య ఇబ్బందులు, సిబ్బంది కోరత కారణంగా రోడ్లు, బస్తీలు, కాలనీలు అన్ని చెత్తచెదారాలతో నిండుకున్నాయి. దీంతో దుర్గంధం వ్యాపించడంతో ప్రజలు ఉండలేకపోయారు. దీనిపై ప్రచురించిన కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది స్పందించారు. శుక్రవారం ఉదయం శివరాంపల్లి ప్రశాంత్‌నగర్ కాలనీకి చేరుకోని పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు చెత్తచెదారాలను పూర్తిగా తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేశారు. మరోసారి ఈ ప్రాంతంలో చెత్త డంప్ కాకుండా చూస్తామని స్థానిక ప్రజలకు అధికారులు హామీలు ఇచ్చారు.

# వ్యాక్సిన్ ప్రివెంటేబుల్ డిసీజెస్ నియంత్రణకు సమన్వయం అవసరం

### ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులు కలిసికట్టుగా పనిచేయాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ హెచ్చరిక



**మంచిర్యాల జులై 3 (క్రైమ్ మిర్రర్):** టీకాల ద్వారా నివారించదగిన వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వ,ప్రైవేటు చిన్నపిల్లల, చర్మ సంబంధిత వైద్య నిపుణులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో వ్యాక్సిన్ ద్వారా నయంచేసే వ్యాధులపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ కింద నమోదైన 11 చర్మ సంబంధిత, 22 చిన్నపిల్లల ఆసుపత్రులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రైవేటు వైద్యులకు అవగాహన ఉండాలని,వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి సకాలంలో వైద్యం అందేలా చూడాలని కోరారు.ముఖ్యంగా మీజిల్స్, డిఫ్తీరియా, టిటానస్ వంటి వ్యాధులపై వంద శాతం నిఘా ఉంచాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ప్రభుత్వ పరంగా యాక్టివ్ సర్వైలెన్స్, ప్రైవేటు పరంగా ప్యాసివ్ సర్వైలెన్స్‌ను పక్కాగా అమలు చేయాలన్నారు. జిల్లా ఎపిడెమియాలజిస్ట్ నిరంతరం ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి వివరాలు సేకరిస్తారని, అందుకు ప్రైవేటు యాజమాన్యాలు సహకరించాలన్నారు. రోగుల నుంచి రక్త నమూనాల సేకరణ, ల్యాబ్‌లకు పంపే ప్రక్రియ వేగవంతం కావాలని, రోజువారీ సమాచార మార్పిడి కోసం ప్రత్యేక వైద్య నిపుణులతో ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా వ్యాధుల తీవ్రత కనిపిస్తే 'రాపిడ్ రెస్పాన్స్ టీం' తక్షణమే రంగంలోకి దిగుతుందన్నారు. 'తెలంగాణ డయాగ్నస్టిక్స్' ద్వారా అన్ని రకాల పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.ఆసుపత్రుల యాజమాన్యాలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కన్సల్టేషన్ మరియు ఇతర సేవల చార్జీల వివరాలను తెలుగు, ఇంగ్లీష్ భాషలలో బోర్డులపై రాయాలని, ఆసుపత్రిలోని వైద్యుల అర్హతలు, ప్రత్యేక నిపుణులు వచ్చే సమయాలను స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి సహాయకులకు కూర్చోవడానికి తగిన వసతి, సురక్షిత తాగునీరు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీఓ ప్రశాంతి, డీడీఎం ప్రవళిక, ఎపిడెమియాలజిస్ట్ సుమన్ మరియు జిల్లాలోని పలువురు ప్రభుత్వ, ప్రైవేటు చిన్నపిల్లల, చర్మ వ్యాధుల నిపుణులు పాల్గొన్నారు.

# పసులవారి పెళ్లిలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల మల్లయ్య కుమార్తె వివాహంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో కుల్కచర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సేరి రామ్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది బొలుసుని వెంకటరెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కే బి రాజు, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణ, ఇప్పాయిపల్లి మాజీ ఎంపీటీసీ మాలే రఘు, చాపల గూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ ఎం గోపాల్, అంతారం మాజీ సర్పంచ్ మొగులయ్య,ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు బుచ్చయ్య, ఏంకంటి వెంకటయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

### అధిష్టానం నిర్ణయానికే కట్టుబడి పని చేస్తా

### ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయి మీది కాదు.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్‌రెడ్డి



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి పూర్తిగా కట్టుబడి ఉంటానని ఆ పార్టీ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నవాబుపేట మండలంలో పత్రిక సమావేశాన్ని పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,సర్పంచ్ సంఘం అధ్యక్షులు బల్వంత్ రెడ్డిలతో కలిసి నూతన మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా ఏమైనా ఉంటే ఎదుర్కొండి కానీ వ్యక్తిగతంగా తమను దూషిస్తే సహించేది లేదని మండిపడ్డారు.అదే విధంగా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఖబర్దార్ అంటూ విమర్శలు చేసిన వారిని హెచ్చరించారు.నవాబు పేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం ఎమ్మెల్యేనే.మండలంలో ఉన్న నాయకులకు రాజకీయం చెప్పిన వ్యక్తిపై నిరాధారణ వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలియజేశారు.గతంలో మేము కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామనే విషయాన్ని మర్చిపోయి స్థాయికి తగని మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఏదేవా చేశారు.గతంలో మేము కాంగ్రెస్ పార్టీలో ఉన్నాము సొంత గూటికి తిరిగి వస్తే జీర్ణించుకోలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల విశ్వాసాన్ని పొందిన కాలే యాదయ్య నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయం మేరకే జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఖదీర్,సర్పంచ్ జగన్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగిరెడ్డి,ప్రభాకర్,మాణిక్యం, ప్రకాష్,రవీందర్, గోపాల్,మల్లేషం,బాగ రెడ్డి,బుచ్చి రాములు,తదితరులు పాల్గొన్నారు.



# హైదర్ షాకోట్‌లో తీరిన నీటి కష్టాలు

### నేటి నుంచి తాగునీటి సరఫరా పునరుద్ధరణ

**గండిపేట(క్రైం మిర్రర్):** హైదర్ షాకోట్ గ్రామంలో గత 15 రోజులుగా నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీవాసులు, స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్షణమే స్పందించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపారు. గ్రామంలో నీటి ఎద్దడిపై జెహెచ్ఎంసి 121, 122, 123 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా విష్ణు సంయుక్తంగా చొరవ తీసుకున్నారు. వారు నేరుగా జలమండలి అధికారులను కలిసి ఇక్కడి ప్రజల ఇబ్బందులను వివరించారు. ఈ విషయమై స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ మేనేజర్ నరేష్ సాంకేతిక లోపం కారణంగానే ఇన్నాళ్లూ నీటి సరఫరాలో అంతరాయం కలిగిందని పేర్కొన్నారు. ఆ టెక్నికల్ సమస్యను పూర్తిగా అధిగమించామని, నేటి నుంచే యథావిధిగా వాటర్ సప్లైని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ నాయకులకు, స్థానికులకు హామీ ఇచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే రంగంలోకి దిగిన జలమండలి ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, సమస్యను వెంటనే అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరించడం జరిగిందని పూలపల్లి కృష్ణారెడ్డి, కట్టా విష్ణు తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించి నీటి సరఫరా పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టడంతో హైదర్ షాకోట్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, జలమండలి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

### అదనపు సీఈఓ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన



**గండిపేట(క్రైం మిర్రర్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్-45 లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. తెలంగాణ ఎన్నికల సంఘం అదనపు సీఈఓ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి సర్కిల్ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. అదనపు సీఈఓ నార్సింగి సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 8, 10, 145 లలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం జూలై నెల 24వ తేదీ వరకు నిరంతరాయంగా నిర్వహించడం జరుగుతుంది సర్కిల్ పరిధిలోని ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ప్రతి ఒక్క ఓటరు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న సంబంధిత బీఎల్ఓల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి, వాటిని పూర్తిగా నింపి సకాలంలో తిరిగి వారికే అందజేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.నార్సింగి-45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఏఎంసీ దేవేందర్, పలువురు సూపర్వైజర్లు ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్నారు.

# మిత్రుడి కుమార్తె పెళ్లికి పూర్వ విద్యార్థుల చేయూత

**రామకృష్ణాపూర్ జూలై3 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి హైస్కూల్ 1988--89 తెలుగు మీడియం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ సహచరుడు చింతల రామ్ మురళిచారి కుమార్తె వివాహానికి ఆర్థికంగా అండగా నిలిచారు. శుక్రవారం స్థానిక ఆర్‌కేసీఓఏ క్లబ్‌లో జరిగిన వివాహ వేడుకలో రూ.57 వేల నగదును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అవసర సమయంలో స్నేహితుడికి చేయూతనందించిన పూర్వ విద్యార్థులను అతిథులు అభినందించారు.



# శ్రీరామ్ నగర్ ' సర్ 'ప్రక్రియపై విస్తృత అవగాహన కార్యక్రమం..

## పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఎమ్మార్వో బొమ్మ రాములు



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): కాటేదాన్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్ర మాన్ని విజయవంతంగా అమలు చేయడానికి శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మార్వో బొమ్మ రాములు 448, 449, 450, 451 పోలింగ్ బూత్‌లను ప్రత్యక్షంగా సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), బీఎల్ఏలు మరియు సంబంధిత సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'సర్ ' ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, ఓటరు వివరాల నమోదు, ఇంటింటి సర్వే ఫారాల స్వీకరణ అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించడం వంటి అంశాలపై సిబ్బందికి సమగ్రంగా వివరించారు. ప్రతి దశను పారదర్శకంగా నిష్పక్షపా తంగా నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా, ప్రతి ఇంటిని సందర్శించి పూర్తి వివరాలను సేకరించాలని ఎమ్మార్వో బొమ్మ రాములు సూచించారు. ప్రజలకు ' సర్ ' ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ అవసరమైన పత్రాల సమర్పణ, ఫారాల నింపడం, సందేహాల నివృత్తి వంటి అంశాల్లో బీఎల్ఓలు చురుకుగా వ్యవహరించాలని సూచిం చారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ సూపర్‌వైజర్ సరిత, బీఎల్ఓలు సురేష్, అరుణ, రాధిక, సరితతో పాటు బీఎల్ఏలు కొంపల్లి జగదీష్ నేత, ఎస్. స్వామి, పి. రామారావు, కె. వెంకట రాములు, ప్రభాకర్ గౌడ్, సంతోష్ గౌడ్, ఉపేందర్ గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రామేశ్వరం నరసింహ నియామకం



గండిపేట(క్రైం మిర్రర్): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షులుగా రామేశ్వరం నరసింహ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉన్నతాధికారుల నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. తనపై నమ్మకంతో ఇంతటి కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు రామేశ్వరం నరసింహ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు సమర్పించారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రామేశ్వరం నరసింహ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమితులైన నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. రామేశ్వరం నరసింహ నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్థానిక నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# డీజీపీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సైబరాబాద్ పోలీసు అధికారులు....

### డ్రగ్స్ నిర్మూలనలో సైబరాబాద్ పోలీసుల పనితీరుకు డీజీపీ ప్రశంసలు...






సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :రాష్ట్రంలోని అన్ని యూనిట్ల అధికారులు, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలతో రాష్ట్ర డీజీపీ సి వి ఆనంద్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శాంతిభద్రతలు, నేర నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజలకు చేరువైన పోలీసింగ్‌పై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రమేష్ రెడ్డి సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.అదేవిధంగా ,సీ సీటీఎన్ఎస్ ఈ-సాక్ష్య వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను పూర్తి స్థాయిలో అమలు చేసి, ప్రతి కేసులో డిజిటల్ ఆధారాలను సమర్థవంతంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సైబరాబాద్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన ఆపరేషన్లు, నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలపై వివరించారు. డ్రగ్స్ నిర్మూలనలో సైబరాబాద్ పోలీసులు సాధిస్తున్న ఫలితాలను డీజీపీ అభినందించారు.ఈ సమావేశంలో కమిషనర్‌తో పాటు కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని టీక్యా తండా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. తొర్రూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు కొరిపెల్లి గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనుగా గుర్తించారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాధితుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

### స్వధార్ హోమ్‌ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

### బాధిత మహిళలకు మెరుగైన సేవలు అందించాలి: బి. సౌజన్య




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 03: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు బీరంగూడలోని స్వధార్ హోమ్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్వధార్ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళలకు అందిస్తున్న వసతి, ఆహారం, వైద్య సేవలు, భద్రత, పరిశుభ్రత, కౌన్సెలింగ్‌తో పాటు ఇతర సంక్షేమ సౌకర్యాలను ఆమె పరిశీలించారు. అనంతరం మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి, సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

బాధిత మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే బాధితుల హక్కులను పరిరక్షిస్తూ వారికి అవసరమైన ఉచిత న్యాయ సహాయం, కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా న్యాయ పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని, అవసరమైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు.

# సైన్స్ ప్రయోగశాలలను సమర్థంగా వినియోగించాలి: కలెక్టర్

### సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### రోబోటిక్స్ పరికరాల ఏర్పాటుకు కలెక్టర్ సూచన..

### శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని పిలుపునిచ్చిన కలెక్టర్



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 03: సంగారెడ్డి పట్టణంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం సందర్శించారు. మ్యూజియంలోని వివిధ విభాగాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన శాస్త్రీయ నమూనాలు, విద్యార్థుల ప్రాజెక్టులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, ఎలక్ట్రానిక్స్, గణితం, వినోదాత్మక విజ్ఞాన ప్రదర్శనలు, ప్రముఖ శాస్త్రవేత్తల వివరాలు, అంతరిక్ష ఫోటో గ్యాలరీ, శాటిలైట్ నమూనాలు, డైనోసార్ నమూనా, బొటానికల్ గార్డెన్‌తో పాటు సమావేశ మందిరంలో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా సైన్స్ మ్యూజియంలో త్వరలోనే రోబోటిక్స్‌కు సంబంధించిన ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో నిర్వహిస్తున్న సంచార విజ్ఞాన ప్రయోగశాల, సోహం రోబోటిక్స్, జన్య ఫౌండేషన్ సైన్స్ ల్యాబ్ కార్యక్రమాలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు సంచార విజ్ఞాన ప్రయోగశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో ఉన్న సైన్స్ ప్రయోగశాలలను సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. పరిసరాల్లో లభ్యమయ్యే వస్తువులతో నిజజీవితానికి అనుసంధానమయ్యే విధంగా బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియాన్ని సందర్శించదలిచిన పాఠశాలలు ముందస్తుగా జిల్లా సైన్స్ అధికారి పి. సిద్ధారెడ్డిను 63022 90235 నంబర్‌లో సంప్రదించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శంకర్, డీసీఈబీ కార్యదర్శి లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి పి. సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండారు రైస్‌మిల్ ప్రారంభానికి మంత్రుల రాక





మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జులై 3: మిర్యాలగూడ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన భారీ సామర్థ్యమున్న బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని నూతన బండారు రైస్‌మిల్ ప్రారంభోత్సవం ఈ నెల 4న ఉదయం 11 గంటలకు జరగనుంది. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ రైస్‌మిల్‌ను ప్రారంభించనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు బండారు కుశలయ్య, బండారు వెంకన్న, బండారు సతీశ్ గురువారం వెల్లడించారు.ఈ సందర్భంగా బండారు కుశలయ్య మాట్లాడుతూ ప్రకృతికి అనుకూలంగా, నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ ఆధునిక సాంకేతికతతో రైస్‌మిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యమన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ మంత్రులు, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష-నవీన్, రాష్ట్ర రైస్‌మిల్లర్స్ సంఘం అధ్యక్షుడు గంప నాగేందర్, ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ సంఘం అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నట్లు తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.